ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

# "తెలుగు నవల రచయితలు - సామాజిక దృక్పథం"

డా. సుజాత అజ్మీర
తెలుగు సహాయక ఆచార్యులు
ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్

**నవల ప్రక్రియ** : 19వ శతాబ్దం తొలిభాగంలో ఆంగ్ల నవల సాహిత్య - ప్రభావం వలన తెలుగులో ఇతర ప్రక్రియల వలె నవల ప్రక్రియ కూడా ప్రవేశించింది. నవల అనే పదం ఆంగ్లంలోని నావల్ నుంచి వచ్చింది. అయితే కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి గారు "నవల" పదం సంస్కృతం నుంచి ఏర్పడిందని పేర్కొంటూ "నవాన్ విశేషాన్ లాతి గృహ్ణాతీత" నవల. కొత్త విశేషాలు కలది నవల అని వ్యవహరించారు. అట్లాగే నవల అనే పదానికి తెలుగులో 'స్త్రీ' అనే అర్థం ఉంది. నవలను మరాఠీ, గుజరాతీ, కన్నడభాషలో 'కాదంబరి' అని, హిందీ, బెంగాలీ భాషల్లో నవన్యాస్, ఉపన్యాస్, అని అంటారు. నవల మానవజీవితాన్ని సమగ్రంగా చెబుతుంది. నమలో కథ, కవిత్వం, నాటకం, అనే మూడు ఉంటాయి. నవలను సమగ్రమైన ప్రక్రియ సమాహార ప్రక్రియ, మధ్యతరగతి ఇతిహాసం అని కూడా అంటారు.

సామాజిక దృక్పథంలేని రచయితలు ఉత్తమ సాహిత్యం రాయలేరు. తాను జీవిస్తున్న కాలంలో తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అవగాహన చేసుకుంటూ ఉండాలి. ఉత్తమ సాహిత్యంలో ఎప్పుడూ మనుషులు, వాళ్ళ సమస్యలు, సంఘర్షణలు కనబడాలి. ఉత్తమ రచయిత ఎవరైనా తన రచన ద్వారా తాను కోరే సమాజ స్వరూపావిష్కృతికి పూనుకుంటాడు. పూర్వ అలంకారికులను దృష్టిలో పెట్టుకున్నా కూడా యశస్సు, అర్థము, మనుషుల సుఖదుఃఖాలను, అనుభూతులను, ఆకలింపులను విడిచిపెట్టి కవి సాధించగలుగుతాడా?. అంటే సాధించలేదు కాబట్టి మానవుడు, మానవజీవితము ఉత్తమ సాహిత్యపు విలువలను చెప్పుకోవాలి. అయితే దేశ కాలం పరిస్థితులు, అన్ని రంగాలను ప్రభావితం చేసినట్లుగా సాహిత్య అవగాహన విషయంలో కూడా ప్రభావాన్ని తప్పక చూపుతాయి.

నవల పుట్టి నూటయాభై ఏళ్ళు గడిచాయి. కొన్ని వందల నవలలు వెలువడ్డాయి. అయితే సమాజాన్ని అత్యంతము ప్రభావితం చేసిన నవలా రచయితలు తరచుగా కనిపిస్తారు. స్వాతంత్ర్యం రాకపూర్వపు సమస్యలు, అవగాహనలు, ఆదరాలు, అనుభవాలు, వేరువేరుగా ఉండేవి. మేధావి వర్గంలో పరాయి పాలనయే దేశంలో అన్ని

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

అనర్థాలకు కారణం అనే అభిప్రాయం ఉండేది అలాగే అప్పటి రచయితలకు స్వాతంత్ర్య కాంక్షను రేకెత్తించడమే ప్రధానాశయంగా ఉండేది. దేశంలో పరాయి పాలన, అవిద్య, అంటరాని తనం, చేతి వృత్తులు క్షీణించడం వలన దేశం ఆర్థికంగా బలహీనపడటమూ అనెవి సామాజిక దృక్పథం గల రచయితలను కలవరపెట్టాయి. స్వాతంత్ర్యం రావడానికి ముందు పాతిక సంవత్సరాల తెలుగు సాహిత్యాన్ని పరిశీలించినట్లైతే పరాయి పాలనను నిరసించడమూ, స్వేచ్ఛను కీర్తించడము, మానవ సమాజంలో కనబడే లోపాలను సరిద్దిద్దుకోవాలన్న ప్రభోదం చెప్పవచ్చు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజల ఆలోచన విధానం మారిపోయింది. సమాజంలో కొత్త సమస్యలు ఎదురైనాయి . సమానత్వం లభించలేదని, అసంతృప్తి పెరిగిందని చెప్పవచ్చు . ఇందులో భాగంగా సామాజిక దృక్పథంతో నవలలు రాసిన కొంతమంది నవలా రచయితలను పరిచయం చేయడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

**నవల రచయితలు- సామాజిక దృక్పథం :**

తెలుగులో వచ్చిన, వస్తూ ఉన్న, సామాజిక మార్పులను, సమస్యలను సమగ్రంగా ప్రతిఘటించే దృక్పథంతో రాసిన నవల రచయితలు ఉన్నారు. అందులో ఉదాహరణకు క్రింది కొందరు నవల రరచయితలను తీసుకోవడం జరిగింది.

**1. ఉన్నవ లక్ష్మీనారాయణ:**

వీరి 'మాలపల్లి' నవల సామాజిక దృక్పథంతో ఏర్పడిన తెలుగునవలల్లో ఉత్తమోత్తమ స్థానం మాలపల్లికే దక్కుతుంది. ఇందులో స్వాతంత్రోద్యమ కాలం నాటి సమగ్రమానవ జీవితాన్ని చిత్రించారు. ఇందులో భూస్వామి చౌదరయ్య శ్రామిక దోపిడి వర్గ ప్రతినిధి. రామదాసు శ్రామిక కులం, వర్గంనుండి పుట్టుకు వచ్చిన సాత్వికుడు. ఇతని కుమారులు వెంకటదాసు, సంగదాసులు శ్రామిక వర్గం తరుపున పోరాటం చేశారు. ఇందులో రెండు వర్గాల మధ్య జరిగే సంఘర్మాణను చిత్రించడం జరిగింది.

**2. విరేశలింగం పంతులు :**

సాంఘిక ప్రయోజనాన్ని అంతో ఇంతో సాధించినారు. ఇతడు రాసిన రాజశేఖరచరిత్ర, సత్యవతీ చరిత్రలు సాంఘిక నవలలే రాజశేఖరచరిత్రలో అంధ విశ్వాసాలను, అవివేకపు ఆచారాలను కొన్ని పాత్రలద్వారా కల్పించి వాటివల్ల జరుగుతున్న 'మోసాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు. సత్యవతి చరిత్రలో విరేశలింగంగారు స్త్రీవిద్య, స్వాతంత్ర్యం సమాజ సౌభాగ్యానికి, నాగరికథకు అత్యంత అవసరమని నవలలో ప్రభోదించారు.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**3. మహీధర రామమోహనరావు:**

వీరు రాసిన ఓనమాలు, రథచక్రాలు, దవానలం వంటి నవలలు రాజకీయ సంచలనాన్ని దర్పణప్రాయంగా చూపాయి. ఈయన సామాజిక దృక్పథం కలిగిన రచనలు చేయడమే వీరి ప్రత్యేకత. "కొల్లాయిగట్టితేనేమి" అన్నే నవలలో కోనసీమ ప్రాంతం పరిస్థితులను ఆధారం చేసుకొని ఆనాటి గాంధీజీ నాయకత్వం క్రింద సాగిన స్వాతంత్ర్యోద్యమ తెలుగు దేశాన్ని 'వర్ణించారు.

**4. బుచ్చిబాబు :**

ఈయన "చివరకు మిగిలేది" అనే నవలలో సంఘబలం వ్యక్తిని శాసిస్తుందని, సంఘాన్ని ఎదిరించి జయించడం సాధ్యం కాదని ఈ నవల ద్వారా బోధించారు. ఈయన రచనలతో) కళాత్మకమైన విలువలు ఎక్కువ. సంఘమనే చట్రంలో వ్యక్తి ఏవిధంగా తమ సమస్యలతో పోరాడుతూ, రాజీపడుతూ, వ్యక్తిగత వికాసం కోసం సంఘర్షిస్తూ ఉంటాడో అవి బుచ్చిబాబు గారి తాత్విక దృక్పథం గల రచనలన్నీ తెలిజేస్తాయి. '

**5. జి.వి.కృష్ణారావు .**

వీరు రాసిన కీలుబొమ్మలు " నవలలో నగరజీవనం పట్ల, పారిశ్రామిక వ్యవస్థ పట్ల గ్రామీణ జీవితం, అకృష్టమైన క్రమపరిణామం చెందుతున్న దశను నిరూపించారు. ఈ కీలుబొమ్మలలో ఆంధ్రదేశపు గ్రామీణ జీవితాన్ని, ఆనాటి సామాజిక పరిస్థితులను తెలియజేశారు.

**6. రాచకొండ విశ్వనాథశాస్త్రి:**

ఈయన రాసిన మొదటి నవల "అల్పజీవి "ఇది ఒక ప్రయోగాత్మక నవల. శైలిలోనూ,వస్తువులోనూ విలక్షణమైనది. ఇది ఒక అద్భుతమైన సామాజిక దృక్పథంతో, చైతన్యస్రవంతితో రాసిన నవల. ఒక సాధారణ వ్యక్తి ఉత్తరాంధ్ర జిల్లాల్లో బ్రతకడానికి జరిపే పోరాటాన్ని ఇందులో ఇతివృత్తంగా చేసుకున్నారు. ఉత్తరాంధ్ర ప్రజల జీవన స్థితిగతులను చక్కగా వర్ణించాడు. ఇంకా అనేక నవలలు సామాజిక దృక్పథంతో రాశాడు.

**7.కొమ్మూరి వేణుగోపాల రావు:**

ఈయన 'పెంకుటిల్లు'నవలలో నాటి తెలుగు మధ్యతరగతి కుటుంబ జీవనాన్ని కన్నుల కట్టినట్లు ప్రతి బింబించారు. ఆకాలంలో మధ్యతరగతి ప్రజలు పెంకుటిళ్ళలో నివసించేవారు. ఇందులో చిందంబరశాస్త్రికి పిత్రార్జితంగా రెండెకరాల పొలం, ఓ పెంకుటిల్లు మాత్రమే సంక్రమిస్తుంది. కొన్ని అనుకోని పరిణామాల అనంతరం చిదంబర శాస్త్రి జైలుకు వెళ్ళాల్సి వస్తుంది. అతని కుటుంబికులు పెంకుటిల్లు ఖాళీ చేయాల్సి వస్తుంది. ఆకుటుంబం పెంకుటిల్లును ఎలా నిలబెట్టుకోవాలో తెలిపేదే పెంకుటిల్లు నవల. రోజడియుండు

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**8.పురాణం సూర్యప్రకాశరావు:**

వీరి జీవనగంగ, మారేమనుషులు అనే నవలల్లో సామాజిక దృక్పథం కనిపిస్తుంది . పాఠకుల అభిరుచిని బట్టి రచనలనీ పత్రికలవాళ్ళు చెత్తరచనలును ప్రచురించడంలో నిజంలేదని వీరు రాసిన జీవనగంగ కు వచ్చిన ఆధరణ నిరూపిస్తుంది.

**9. త్రిపురనేని గోపిచంద్:**

వీరు రాసిన 'పండితపరమేశ్వరశాస్త్రి వీలునామా,చీకటిగదులు, మెరుపుల మరకలు, అసమర్ధుని జీవయాత్ర నవలల్లో ఈయనకు తెలిసిన సమాజాన్ని ప్రతిపాధించినవే. పండిత పరమేశ్వర శాస్త్రి రాసిన తన వీలునామాలో ఏమి రాశారు? అని తెలుసుకోవడం. ఇందులో కేశవమూర్తికి ఉన్న మంచితనం వల్ల కేశవమూర్తికి పండిత పరమేశ్వరశాస్త్రి రాసిన ఆస్తిని దక్కకుండా కేశవ మూర్తి మిత్రులు ప్రయత్నం చేయడం ఇందులో తెలియజేశారు.

**10. అంపశయ్య నవీన్ (దొంగరి మల్లయ్య):**

ఈయన రాసిన ప్రయోగాత్మక నవలల్లో చెప్పుకోదగినది అంపశయ్య నవల. ఇందులో విద్యార్థుల సమస్యలు, యూనివర్శిటీ జీవితం, హాస్టల్లో ఉండి చదువుకుంటూ సామాజిక జీవితానికి తమను తాము తర్ఫీదు చేసుకొనే యువతరం.వారి ఉద్వేగ ప్రపత్తులు ఇందులో కనిపిస్తాయి.

**11. వట్టికోట ఆల్వారుస్వామి:**

వీరు రాసిన నవలలో ప్రజలమనిషి, గంగూ, గిర్ధావరు, మొదలైన నవలల్లో తెలంగాణ ప్రాంతపు సామాజి క జీవితాన్ని వర్ణించారు. తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో తరతరాలుగా అనగ ద్రొక్కబడిన అక్షరాస్యత లేని సామాన్యజనంలో చైతన్యం తీసుకొని రావడానికి ఉద్యమకర్తల కృషి 'ప్రజలమనిషి' నవలలో కనిపిస్తుంది.

**12. అవసరాల రామకృష్ణరావు:**

వీరు రచించిన సంపెంగలు-సన్నజాజులు, కనకంబరాలు నవలల్లో ఆధునిక సమాజ స్వరూపాన్ని సామాజిక సమస్యలు, అవగాహన, చిత్రణ, చురుకైన శైలి ఆహ్లాదకరమైన వ్యంగ్యం ఈయన రచనల్లో కనిపిస్తాయి.

**13. బలివాడ కాంతారావు:**

నవలల్లో పరిణతమైన సామాజిక దృక్పథం కనిపిస్తుంది. గోడమీద బొమ్మ, దగాపడిన తమ్ముడు, పుణ్యభూమి, జన్మభూమి, కర్మభూమి మొదలైన వీరి నవలల్లో జీవన వాస్తవ దృశ్యాల్ని సజీవంగా చిత్రీకరించిన వీరి నవలలు తెలుగసాహిత్యంతో ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించాడు వీరు కుటుంబ జీవనాన్ని, సామాజిక జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకొని నవలలు రాశారు.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

ఇంకా శ్రీ శీలా వీర్రాజు-మైనా, కొడవటి కుటుంబరావు - చదువు , పాలగుమ్మి పద్మరాజు - రామరాజ్యానికి రహదారి, నల్లరేగడి, దాశరథి రంగాచార్యులు - చిల్లరదేవుళ్ళు, వినుకొండ నాగరాజు - ఊబిలో దున్న, కందుకూరి లింగరాజు – మిగిలేదేమిటి, వేంకటచలం – శశిరేఖ, మైదానం నవలలు. విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజు మొదలైన రచయితలు సామాజిక దృక్పథంతో ఎన్నో నవలలు రాశారు, రాస్తున్నారని చెప్పవచ్చు.

**ముగింపు**: నేటి సమాజంలోని సమస్యల్ని, మధ్యతరగతి కుటుంబాల జీవనస్థాయిని ఇతివృత్తాలుగా స్వీకరించి,సమాజం సరైన సరళిలో మనుగడ సాగించడానికి నవలా రచయితలు మంచి నవలలు రాసి, సమాజ చైతన్యానికి దోహద పడాలని ఆశిద్ధాం.

**ఆధార గ్రంథాలు:**

1.తెలుగు సాహిత్య చరిత్ర – డా. ద్వానాశాస్త్రి

2. మహతి – డా॥, జి.వి సుబ్రహ్మణ్యం

3. తెలుగు సాహిత్య సమీక్ష- జి. నాగయ్య

4.తెలుగు సాహిత్య చరిత్ర – వెలమల సిమ్మన్న.

5. నవలా శిల్పం – వల్లంపాటి వెంకట సుబ్బయ్య

6. తెలుగు నవల సాహిత్యవికాసం – పుల్లబోట్ల వెంకటేశ్వర్లు.